# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.25-05-2016 బుధవారము సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 20-05-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/62 - ది.18-04-2016న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/63 - విజయవాడ నగరపాలక సంస్థ, డివిజన్ నెం.59లోని యన్.యస్.సి. బోస్ నగర్ నందు కళ్యాణ మండపమును (క్రిస్టియన్ కళ్యాణ మండపము) మొదటిసారిగా ది.30-04-2013న నిర్వహించిన టెండర్-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము అనగా సంవత్సరమునకు అద్దె రూ.4,18,969/-లు ఆఫరు చేసిన శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి అమలులో గల సర్వీస్ ట్యాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.29-05-2013 నుండి ది.28-05-2016 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1/1336, ది.24-05-2013 ప్రకారముగా లీజుకు యివ్వటమైనది.

లీజుదారుడైన శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారు లీజు కాలము మూడు సంవత్సరములకు చెల్లించవలసిన లీజు మొత్తములు సర్వీస్ ట్యాక్సుతో కలిపి చెల్లించియున్నారు.

సదరు లీజుదారుడు ప్రస్తుత లీజు అద్దె రూ.4,18,969/-లపై 33 1/3% చొప్పున ఒక సంవత్సరమునకు రూ.5,58,611/-లుగా పెంచి మరియు అమలులో గల సర్వీస్ ట్యాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై ది.29-05-2016 నుండి ది.28-05-2019 వరకు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.791 MA & UD (J1) Department, dt.01-07-2002 ప్రకారము లీజు కాలము మరియొక మూడు సంవత్సరముల కాలమునకు పొడిగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-168771/2012)

3/64 - విజయవాడ నగరపాలక సంస్థ, **డివిజన్ నెం.12లోని దర్శిపేట చేపల మార్కెటు (కాంప్లెక్సు నెం.65)** నందలి చేపల విక్రయ ప్లాట్‌ఫారమ్‌లు లీజుకివ్వబడిన కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు లీజుకాల పరిమితి పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 25 సంవత్సరముల లోపున ఉండి సదరు ప్లాట్‌ఫారమ్‌లు లీజు కాలపరిమితి పూర్తి అయినందున, ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి దర్శిపేట చేపల మార్కెటు నందలి 46 చేపల విక్రయ ప్లాట్‌ఫారమ్‌ల లీజు (ప్లాట్‌ఫారమ్‌ల లీజు రెన్యూవల్ జాబితా జతపరచడమైనది) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు ప్లాట్‌ఫారమ్‌ల ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదల చేసి, అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవాపన్నుతో కలిపి లీజుదారులు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.01-05-2016 నుండి ది.30-04-2019 వరకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-2318/2004)

4/65 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-III ఏరియాలోని సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్సు, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్సు, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం సమీపమున గల డ్వాక్వా షాపు, బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్సు, కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సుల** నందలి కొన్ని షాపులు లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 25 సంవత్సరముల లోపున ఉన్నది. ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదల చేసి అద్దె నిర్ణయించి మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించుటకు, లీజుదారులు నెలసరి అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవాపన్నుతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-27836/1992)

5/66- విజయవాడ నగరపాలక సంస్థ డివిజన్ నెం.13 లోని కె.జె. గుప్తా కళ్యాణ మండపమునకు లీజు పొడిగించవలసినదిగా శ్రీ సిహెచ్.సాంబశివరావు, లీజుదారుడు ది.2-5-2016 న దరఖాస్తు ద్వారా సదరు కళ్యాణ మండపమునకు లీజు కాలము ది.31-6-2016 తో పూర్తి అగుచున్నది. సదరు కళ్యాణ మండపము లీజును తదుపరి మూడు సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.జె.గుప్తా కళ్యాణ మండపమునకు మొదటిసారి ది.24-1-2004 నుండి 23-1-2007 వరకు సంవత్సరమునకు లీజు రూ.4,90,000/- లు చెల్లించు పద్ధతిన శ్రీ సిహెచ్.సాంబశివరావు గారికి కేటాయింపు చేయడమైనది. సదరు లీజు కాలము 12 సంవత్సరములు పూర్తి అయినది. ప్రస్తుతము సదరు కళ్యాణ మండపమునకు సంవత్సరమునకు లీజు రూ.11,75,942/- లు లీజుదారుడు ప్రస్తుత లీజు కాలము వరకు లీజు బకాయి లేకుండా చెల్లించినారు.

కె.జె.గుప్తా కళ్యాణ మండపమునకు సంవత్సరమునకు ప్రస్తుత లీజు అద్దె రూ.11,75,942/- లపై 33 1/3% పెంచి రూ.15,67,883/- లుగా అద్దె నిర్ణయించి, అమలులో ఉన్న సేవా పన్ను రేట్ల ప్రకారం లీజుదారుడు చెల్లించు పద్ధతిపై ది.1-7-2016 నుండి 30-6-2019 వరకు లీజును రెన్యువల్ చేయు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.N4-1793/2003)

6/67- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్-1, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్‌లు మరియు ఇతర గ్రీనరీలకు వాటరింగ్ చేయుటకుగాను 5 వాటర్ ట్యాంకులను ఒక సంవత్సర కాలమునకు లీజు పద్ధతిపై కేటాయించుటకుగాను లీజు మొత్తము రూ.34,27,350/-లుగా ఆఫీసు వారు నిర్ణయించుట జరిగినది.

సదరు టెండరు నందు ఒక టెండరుదారుడు శ్రీ సి.హెచ్. రాంబాబు గారు పాల్గొనుట జరిగినది. ఆఫీసు వారు నిర్ణయించిన ధరకన్నా రూ.1,15,350/-లు తక్కువగా అనగా రూ.33,12,000/-లకు 5 వాటర్ ట్యాంకులను ట్రిప్‌కు రూ.230/-ల పై రోజుకు 8 ట్రిప్పుల చొప్పున సప్లయి చేయుటకు తన అంగీకారము తెలియచేసియున్నారు. వాటర్ ట్యాంకర్ల అద్దె

నిమిత్తం బడ్జెట్ నందు 2016-17 కు టెండర్లు పిలువబడినవి. ఒక సంవత్సరమునకు రూ.39.00 లక్షలు కేటాయించుట జరిగినది.

కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ 148 ననుసరించి ఒక సంవత్సర కాలమునకు లీజు కేటాయించు అధికారము కమీషనర్ గారికి కలదు. తదుపరి సదరు విషయము స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసియున్నది.

కావున, నగర పరిధిలో గ్రీనరీని సంరక్షించుటకుగాను 5 వాటర్ ట్యాంకర్లతో రోజునకు ఒక్కొక్క ట్యాంకరు ద్వారా 8 ట్రిప్పులు నీటి సరఫరా చేయుటకుగాను శ్రీ సి.హెచ్ .రాంబాబు గారికి ఒక సంవత్సర కాలమునకు అనగా ది.07-11-2015 నుండి 6-11-2016 వరకు రూ.33,12,000/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టును అప్పగించుచూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.H1-121933/2014)

7/68 - విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములు 1. కొత్తపేట, 2.రామరాజ్యనగర్, 3.రాజీవ్ నగర్ మరియు 4. కృష్ణలంకలలో సేవలు అందించుటకుగాను ఈ క్రింది తెలిపిన 19 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిపై వేరువేరు ఉత్తర్వుల నందు నియమించుట జరిగినది. మరియు వీరిని ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము వారి అనుమతితో కొనసాగించుట జరుగుచున్నది.(SCR No.7/100, dt.4.7.2015).

| వ.నెం. | హోదా | మొత్తము పని చేయు సిబ్బంది (గత స్థాయీ సంఘము వారు ఆమోదించిన వారు) | ప్రస్తుతము పనిచేయుచున్న సిబ్బంది | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 7 | 5 | 2 Nos. already working<br>2 Nos. vacant (But 2 lady Medical Officers are to be joined through Walk-in-interview)<br>1 No. already recruited (Orders of the Commissioner Rc.F1-109049/10, dt.8.8.15 and SCR No.14/224, dt.8.10.2015. |
| 2 | డెంటిస్టులు | 2 | 2 | |
| 3 | స్టాఫ్ నర్సులు | 3 | 3 | |
| 4 | హెల్త్ అసిస్టెంటులు | 2 | 2 | |
| 5 | ల్యాబ్ టెక్నీషియన్ | 1 | 1 | |
| 6 | థియేటర్ అసిస్టెంటు | 1 | Nil (died) | |
| 7 | ఆయాలు | 2 | 1 | 1 No. VACANT |
| 8 | ల్యాబ్ అటెండెంట్లు | 4 | 4 | |
| | **మొత్తము** | **22** | **18** | |

చివరి సారిగా పై 18 మందికి ది.1-4-2015 నుండి ది.31-3-2016 వరకు నెం.7/100, తేది: 4-7-2015న గల స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము కాంట్రాక్టు కాలమును పొడిగించడమైనది.

ప్రస్తుతము పనిచేయుచున్న కాంట్రాక్టు సిబ్బంది 18 మంది యొక్క అవసరమున్నందున వారి యొక్క కాంట్రాక్టు కాలమును ఒక సంవత్సరము పాటు (ప్రస్తుత ఆర్ధిక సంవత్సరము వరకు) అనగా ది.01.04.2016 నుండి ది.31.03.2017 వరకు పొడిగించుటకు అందుకు సంవత్సరమునకు అగు వ్యయము షుమారు రూ.24.80.000/-లను 2016-17 సంవత్సరము బడ్జెటులో కాంట్రాక్టు సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన రూ.2,00,00,000/- ప్రొవిజను నుండి చెల్లించుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-118093/2016)

8/69- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1, విజయవాడ నగరపాలక సంస్థ వారు ది 24-9-2015 గల నోటు ద్వారా భవానీపురం వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్డు నుండి NH-9 MIG-1 వరకు రోడ్డు అభివృద్ధి/ వెడల్పు చేయుటకు మంజూరు అయినందున వర్కు ఆర్డర్ ఇచ్చినందున మార్కింగ్ చేయవలసినదిగా కోరియున్నారు.

దీనిపై సర్వే రికార్డుల ప్రకారము మరియు మాస్టర్ ప్లాన్ ప్రకారము సదరు రోడ్డు మార్కింగ్ చేయడమైనది. మాస్టర్ ప్లాన్ ప్రకారం వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్డు నుండి NH-9 MIG-1 వరకు వెడల్పు చేయుటకు తొలగించిన నిర్మాణాల తాలూకు యజమానులతో సమావేశము ఏర్పాటుచేసి తొలగించు నిర్మాణాలకు నిబంధనల ప్రకారము నష్టపరిహారము చెల్లించుటకుగాను డిప్యూటీ ఇంజనీరు, R & B, విజయవాడ వారిని తొలగించు నిర్మాణాలకు నష్టపరిహారము లెక్కించుటకు లేఖ వ్రాయబడినది.

దీనిపై ఎగ్జికూటివ్ ఇంజనీరు, R & B డివిజన్, విజయవాడ వారు ది.22-2-2016 గల లేఖ ద్వారా మొత్తము 5 నిర్మాణాలు తొలగించుటకు నష్టపరిహారము క్రింద రూ.20,49,034/-లకు ఎస్టిమేషన్‌వేసి తెలిపియున్నారు.

ఇందుపై వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్డు నుండి NH-9 MIG-1 వరకు రోడ్డు వెడల్పు చేయుటకుగాను తొలగించు నిర్మాణాలకు స్థల యజమానులకు TDR బాండ్స్ జారీ చేయుట మరియు తొలగించు నిర్మాణాలకు స్ట్రక్చరల్ కాంపెన్‌సేషన్ చెల్లించుటకు కమీషనరుగారు ది.29-2-2016 న ఆమోదము తెలిపివున్నారు.

కావున వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్డు నుండి NH-9 MIG-1 వరకు వెడల్పు చేయుటకుగాను తొలగించు నిర్మాణాలకు ఎగ్జికూటివ్ ఇంజనీరు, R & B శాఖవారు వేసిన ఎస్టిమేషన్ (నకలు జతపర్చుటమైనది) ప్రకారము మొత్తము రూ.20,49,034/-లు చెల్లించుటకుగాను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘమువారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-107195/2016)

9/70- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1, విజయవాడ నగరపాలక సంస్థ వారు నెం.142420/15 ది.8-10-2015 గల నోటు ద్వారా పాల ప్యాక్టరీ నుండి నెహ్రూ బొమ్మ సెంటరు వరకు రోడ్డు అభివృద్ధి/ వెడల్పు చేయుటకు మంజూరు అయినందున వర్కు ఆర్డర్ ఇచ్చినందున మార్కింగ్ చేయవలసినదిగా కోరియున్నారు.

దీనిపై సర్వే రికార్డుల ప్రకారము మరియు మాస్టర్ ప్లాన్ ప్రకారము సదరు రోడ్డు మార్కింగ్ చేయడమైనది. మాస్టర్ ప్లాన్ ప్రకారం కె.టి.రోడ్డును పాల ఫ్యాక్టరీ నుండి నెహ్రూ బొమ్మ సెంటరు వరకు వెడల్పు చేయుటకు తొలగించిన నిర్మాణాల తాలూకు యజమానులతో సమావేశము ఏర్పాటు చేసి తొలగించు నిర్మాణాలకు నిబంధనల ప్రకారము నష్టపరిహారము చెల్లించుటకుగాను డిప్యూటీ ఇంజనీరు, R & B, విజయవాడ వారిని తొలగించు నిర్మాణాలకు నష్టపరిహారము లెక్కించుటకు లేఖ వ్రాయబడినది.

దీన్పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, R & B డివిజన్, విజయవాడ వారు ది. 23-2-2016 గల లేఖ ద్వారా మొత్తము 6 నిర్మాణాలు తొలగించుటకు నష్టపరిహారము క్రింద రూ.9,59,247/-లకు ఎస్టిమేషన్ వేసి తెలిపియున్నారు.

ఇందుపై పాల ఫ్యాక్టరీ నుండి నెహ్రూ బొమ్మ సెంటరు వరకు కె.టి రోడ్డు వెడల్పు చేయుటకుగాను తొలగించు నిర్మాణాలకు స్థల యజమానులకు TDR బాండ్స్ జారీ చేయుట మరియు 5 మందికి JNNURM ఇళ్లు కేటాయింపుతోపాటుగా తొలగించు నిర్మాణాలకు స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ చెల్లించుటకు కమీషనరుగారు ది.5-3-2016న ఆమోదము తెలిపివున్నారు.

కావున పాల ఫ్యాక్టరీ నుండి నెహ్రూ బొమ్మ సెంటరు వరకు కె.టి.రోడ్డు వెడల్పు చేయుటకుగాను తొలగించు నిర్మాణాలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, R & B శాఖ వారు వేసిన ఎస్టిమేషన్ (నకలు జతపర్చబడినది) ప్రకారము మొత్తము రూ.9,59,247/-లు చెల్లించుటకుగాను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-106934/2016)

10/71- విజయవాడ నగరపాలక సంస్థలో పాలనాపరమయిన సంస్కరణలో భాగంగా ఆఫీసు నందలి దస్త్రాలను పారదర్శకముగా వేగవంతముగా పరిష్కరించుటకు "ఈ ఆఫీసు విధానము" ను జిల్లా కలెక్టరు గారి ఆదేశానుసారం ప్రవేశపెట్టటం జరిగినది.

"ఈ ఆఫీసు విధానము" నందు ఆఫీసుకు సంబంధించిన దస్త్రాలను పంపించి ఆమోదం పొందుటకు మొత్తం ఆఫీసుకు సంబంధించిన దస్త్రాలను కంప్యూటరీకరణ చేయవలసి వున్నది. పాత దస్త్రాలలో మొత్తం ఆఫీసుకు సంబంధించిన పాత దస్త్రాలతో పాటు పాత ప్లాన్స్, రికార్డ్స్ (మొత్తం పాత రికార్డు అంతయు) స్కానింగ్ చేసి కంప్యూటరీకరణ చేయవలసి వున్నది.

దస్త్రాలను స్కానింగ్ చేయుటకు తగిన సిబ్బంది, కంప్యూటర్స్ మరియు స్కానింగ్ పరికరములు ప్రస్తుతము మన వద్ద అందుబాటులో లేనందున కృష్ణా జిల్లా కలెక్టరు వారి కార్యాలయములో "ఈ ఆఫీసు విధానము" ప్రవేశపెట్టుట కోసం దస్త్రాలను స్కానింగ్ చేసి కంప్యూటరీకరిస్తున్న హైదరాబాద్‌కు చెందిన శ్రేయ కంప్యూటర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్ డిపార్టుమెంటు వారు ఆమోదం పొందిన రేట్లకు కమీషనరు గారి ఆదేశానుసారం ఈ పనిని కూడా అప్పగించటం మరియు వర్కు ఆర్డరు ఇవ్వడం జరిగినది.

సదరు సంస్థ విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన దస్త్రాలను స్కానింగ్ మరియు కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రారంభించటం జరిగినది. సదరు సంస్థ యిప్పటి వరకు 52,15,442 రికార్డ్సుని స్కానింగ్ చేసి కంప్యూటరీకరణ చేయటం జరిగినది. ఈ పనికి గాను విజయవాడ నగరపాలక సంస్థ సదరు సంస్థకు 2 విడతలుగా రూ.19,51,481/- చెల్లించటం జరిగినది. 3వ విడతగా సదరు సంస్థకు స్కానింగ్ మరియు కంప్యూటరీకరణ చేసినందుకుగాను 24,31,919 రికార్డ్సుకు రూ.17,13,083/- చెల్లించవలసి వున్నది.

ఈ పనికి సంబంధించిన అయ్యే వ్యయము మొత్తమును RBE 2015-16 లో రూ.50,00,000/- మరియు 2016-2017 Budgetలో రూ.50,00,000/- పొందుపరచటం మరియు కౌన్సిల్ వారి ఆమోదం పొందటం జరిగినది.

ఇంకను సదరు సంస్థ షుమారుగా 15,000 పైగా రికార్డ్సును స్కానింగ్ చేయవలసి వున్నదని తెలియచేసి వున్నారు. దానికిగాను రూ.13,00,000/- ఖర్చు అగునని తెలియచేసి వున్నారు.

ఈ మొత్తం వ్యయం రూ.50,00,000/- వరకు అయ్యే అవకాశము ఉన్నందున ఈ పని యొక్క ప్రాధాన్యత దృష్ట్యా సదరు పని నిమిత్తంగా అగు వ్యయమును శ్రేయ కంప్యూటర్స్, హైదరాబాద్ వారికి చెల్లించు నిమిత్తం సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి కేటాయించుటకుగాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.Voice-138227/2015)

11/72- కౌన్సిల్ వారి తీర్మానము నెం.55, తేది: 17-03-2011 మరియు ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.1296, యం.ఏ. అండ్ యు.డి., (కె2) డిపార్టుమెంట్, తేది: 18-09-2009లను అనుసరించి, "విజయవాడ నగరాన్ని సోలార్ సిటీ" గా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు తయారు చేయబడినవి. అందులో భాగంగా "విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాన్" రూ.256.50 కోట్లకు తయారుచేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారికి సమర్పించగా ఆమోదం పొందినది. భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను అమలుపరచుటకు, భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు "సోలార్ సెల్" ను ఏర్పాటు చేయుట జరిగినది.

అందుకుగాను ప్రభుత్వం వారు మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు, సోలార్ సెల్ నిర్వహణ కొరకు రూ.46.40 లక్షలు మంజూరుచేసి ముందుగా రూ.12.20 లక్షలు విడుదల చేయుట జరిగినది. దీనిలో భాగంగా ఒక గ్రాడ్యుయేట్ ను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట అవసరము వచ్చినందున, శ్రీ AVNCDP గుర్రాజు గారిని ఒక సంవత్సర కాలంపాటు కాంట్రాక్టు బేసిస్‌పై నియమించుటకు కమీషనర్ గారి ఉత్తర్వులు ది.17-04-2013న పంపుట జరిగినది. అందుపై శ్రీ AVNCDP గుర్రాజు గారు ది.02-05-2013న విధులలో చేరినందున అనుమతించుట జరిగినది. పై నియామకపు ఉత్తర్వులను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1/1357, తేది: 13-07-2013 ద్వారా పై చర్యను ర్యాటిఫై చేయుట జరిగినది. తదుపరి ది.02-05-2014 నుండి ది.01-05-2015 వరకు నెలకు రూ.16,500/-లు మరియు ది.02-05-2015 నుండి ది.01-05-2016 వరకు నెలకు రూ.18,150/-లు చెల్లించుటకు రెండు పర్యాయములుగా పొడిగించుచూ కమీషనర్ గారు తీసుకున్నటువంటి చర్యను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1813, తేది: 30-06-2014 మరియు నెం.3/65, తేది: 23-05-2015 ద్వారా స్థాయీ సంఘము వారి అనుమతి పొందడమైనది.

దీనిలో భాగంగా సదరు గ్రాడ్యుయేట్ ఇంజనీర్ గారి కాంట్రాక్టు కాలము ది.01-05-2016తో ముగిసినందున, సదరు శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీర్ (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలమును ఒక సంవత్సరము పొడిగించుచూ, నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.19,965/-లు చెల్లించుటకు కమీషనర్ గారు ది.14-05-2016న ఆమోదము తెలిపియున్నందున, సదరు సోలార్ ఇంజనీర్ వేతనము సోలార్ సెల్ నిర్వహణకు కేటాయించిన మొత్తములో నుండి చెల్లించు అవకాశము ఉన్నందున, ఇది నగరపాలక సంస్థకు ఏ మాత్రం అదనపు భారము కానందున, శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీర్ (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలము ఒక సంవత్సరము పొడిగించుచూ, నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.19,965/-లు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది.
(ఆర్.సి.ఇ3-114655/2013)

12/73- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిద స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్ మరియు ఇతర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులు అనగా శుభ్రపరుచుట, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ సి.యం.ఇవై. గ్రూపు' మరియు 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం సి.యం.ఇవై. గ్రూపు' లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా మరో ఇద్దరు వర్కర్లును కాంట్రాక్టు పద్దతిపై నియమించుట జరిగినది. సదరు 24 మంది వర్కర్లు (12+10+2=24) నియామకపు తేది నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పని చేయుచున్నారు. కాల క్రమేణా వీరిలో ఇద్దరిని క్రమశిక్షణా చర్యలలో భాగంగా తొలగించగా మరొక ఇద్దరు మరణించడం జరిగినది. కావున ప్రస్తుతము మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడా ప్రాంగణములలో పనిచేయుచున్నారు. వీరి యొక్క కాలపరిమితిని మరొక సంవత్సర కాలము అనగా ఏప్రియల్ - 2016 నుండి మార్చి 2017 వరకు పొడిగించుచూ వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కంటికి రూ.11,000/-లు చొప్పున 20 మందికి నెల ఒక్కంటికి రూ.2,20,000/-లు చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయం రూ.26,40,000/- ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.Sports - 116044/2015).

13/74- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్స్‌లో మరియు RTC బస్‌స్టాండ్ నందు గల పార్కింగ్ ప్రదేశములలో వసూలు చేయుచున్న పార్కింగ్ ఫీజుల వివరములు ఎస్టేట్ విభాగము అవుట్‌డోర్ సిబ్బందితో సేకరించటమైనది.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్స్‌లో మరియు RTC బస్‌స్టాండ్ నందు గల పార్కింగ్ ప్రదేశములలో ఈ క్రింది తెలిపిన విధముగా పార్కింగ్ ఫీజులు వసూలు చేయుచున్నట్లుగా తెలియుచున్నది.

| వ. నెం. | పార్కింగ్ స్థలము ఉన్న ప్రదేశము | వసూలు చేయుచున్న పార్కింగ్ ఫీజు వివరములు | | |
|---|---|---|---|---|
| | | సైకిల్ | స్కూటర్ | కారు |
| 1 | రైల్వే స్టేషన్ నందు ప్రీమియం పార్కింగ్ నిమిత్తము వసూలు చేయుచున్న రేట్లు | రూ.4/- 24 గంటలకు. | రూ.10/- ప్రతి 6 గంటలకు. | రూ.20/- ప్రతి 3 గంటలకు. |
| 2 | రైల్వే స్టేషన్ నందు సామాన్య పార్కింగ్ నిమిత్తము వసూలు చేయుచున్న రేట్లు | రూ.6/- 24 గంటలకు. | రూ.6/- ప్రతి 6 గంటలకు. | రూ.20/- ప్రతి 6 గంటలకు. |
| 3 | RTC బస్‌స్టాండ్ నందు | రూ.6/- 24 గంటలకు. | రూ.6/- ప్రతి 6 గంటలకు. | కారు పార్కింగ్ లేదు. |
| 4 | సినిమా థియేటర్లలో ఒక ప్రదర్శనకు వసూలు చేయుచున్న ఫీజు | రూ.5/- | రూ.10/- | రూ.25/- |

ప్రస్తుతము విజయవాడ నగరములో సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్స్‌లో మరియు RTC బస్‌స్టాండ్ నందు గల పార్కింగ్ ఫీజులతో పోల్చిన యెడల, నగరములో వాహనముల వాడకము సంఖ్య పెరుగుచున్నందున, నగరపాలక సంస్థ పార్కింగ్ ప్రదేశముల పార్కింగ్ ఫీజుల రేట్లు పెంచినచో నగరపాలక సంస్థకు ఆదాయము సమకూరునని, అందువలన సదరు పార్కింగ్ ఫీజులను 2016-17 సంవత్సరము నుండి ఈ క్రింది తెలిపిన విధముగా

ప్రతిపాదించటమైనది.

**పట్టిక-I:**

| వరుస నెం. | వివరములు | ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థచే నిర్ణయించబడిన పార్కింగ్ ఫీజుల రేట్లు రూ. | ప్రతిపాదిత పార్కింగ్ ఫీజులు పెంచిన రేట్ల వివరములు రూ. |
|---|---|---|---|
| 1 | సైకిల్ పార్కింగ్ చేసిన దగ్గర నుండి 4 గం.లు వరకు 1కి | 5.00 | 5.00 |
| 2 | 4 గం.లు దాటిన యెడల సైకిల్ పార్కింగ్ చేసిన దగ్గర నుండి 24 గం.లు వరకు 1కి | 5.00 | 10.00 |
| 3 | షాపులు నిర్వహించు లీజుదారుల సైకిల్ 1కి నెలకి | 30.00 | 50.00 |
| 4 | ఇతరుల సైకిల్ 1కి నెలకు | 50.00 | 60.00 |
| 5 | మోటారు సైకిల్ పార్కింగ్ చేసిన దగ్గర నుండి 4 గం.లు వరకు 1కి | 5.00 | 10.00 |
| 6 | ఒక మోటారు సైకిల్ పార్కింగ్ చేసి 4 గం.లు దాటిన దగ్గర నుండి ప్రతి 4 గంటలకు రూ.10/-లు చొప్పున ఒక రోజు వరకు | 20.00 | 60.00 |
| 7 | షాపులు నిర్వహించు లీజుదారుల మోటారు సైకిల్ 1కి నెలకి | 250.00 | 300.00 |
| 8 | ఇతరుల మోటారు సైకిల్ 1కి నెలకు | 350.00 | 450.00 |
| 9 | కారు పార్కింగ్ చేసిన దగ్గర నుండి 4 గం.లు వరకు 1కి | 20.00 | 25.00 |
| 10 | ఒక కారు పార్కింగ్ చేసి 4 గం.లు దాటిన దగ్గర నుండి ప్రతి 4 గంటలకు రూ.25 చొప్పున ఒక రోజు వరకు | 50.00 | 150.00 |
| 11 | షాపులు నిర్వహించు లీజుదారుల కారు 1కి నెలకి | 400.00 | 600.00 |
| 12 | ఇతరుల కారు 1కి నెలకు | 500.00 | 750.00 |

అదే విధముగా సంవత్సరమునకు ఒకసారి మామిడికాయల సీజన్ నందు ప్రస్తుతము వసూలు చేయుచున్న మరియు 2017-18 సంవత్సరమునకు ప్రతిపాదిత అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల వివరములను ఈ క్రింది తెలిపిన విధముగా ప్రతిపాదించటమైనది.

**పట్టిక-II:**

| వరుస నెం. | వివరములు | ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థచే నిర్ణయించబడిన **అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల రేట్లు** రూ. | ప్రతిపాదిత **అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల** పెంచిన రేట్ల వివరములు రూ. |
|---|---|---|---|
| 1 | మామిడికాయల గంప / బస్తా 1కి | 5.00 | 10.00 |
| 2 | 3 / 4 చక్రాల రిక్షా / లాగుడు బండి 1కి | 10.00 | 50.00 |
| 3 | 3 / 4 చక్రాల వాహనము ఆటో / మిని వ్యాన్ 1కి | 50.00 | 150.00 |
| 4 | 6 చక్రాల వాహనము (లారీ)1కి | -- | 400.00 |
| 5 | 10 చక్రాల భారీ వాహనము (పెద్ద లారీ)1కి | -- | 600.00 |

కావున, విజయవాడ నగరపాలక సంస్థచే వివిధ పార్కింగ్ ప్రదేశములలో గతములో నిర్ణయించబడిన వాహనముల పార్కింగ్ ఫీజుల రేట్లను పై సూచించిన పట్టిక-Iలో ప్రతిపాదించిన పెంచిన రేట్లను 2016-17 సంవత్సరము నుండి వసూలు చేయు విషయములో మరియు సంవత్సరమునకు ఒకసారి మామిడికాయల సీజన్ నందు ప్రస్తుతము వసూలు చేయుచున్న అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు కూడ పట్టిక-IIలో ప్రతిపాదించిన పెంచిన రేట్లను 2017-18 సంవత్సరము నుండి వసూలు చేయు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-102230/2015)

14/75- విజయవాడ నగరపాలక సంస్థ మలేరియా స్టోర్స్‌నకు అవసరం అయిన పైరత్రం అనే రసాయనం కావలసి యున్నది. సదరు రసాయనము కొనుగోలు చేయుటకుగాను దినపత్రిక యందు టెండర్ ప్రకటన ద్వారా కోరగా రెండు సంస్థలు టెండర్ షెడ్యూల్ కొనుగోలు చేసి ది.18-3-2016 నాడు టెండర్ దాఖలు చేసియున్నారు. సదరు టెండర్‌లు అదేరోజు సాయంత్రం గం.4-00 లకు తెరవడమైనది.

ది.12-4-2016న పర్చేజ్ కమిటీ సమావేశం నందు సదరు టెండర్‌లలో తక్కువ మొత్తం దాఖలు చేసిన మెస్సర్స్ శివ శక్తి ఆగ్రోటెక్, ఒంగోలు వారి టెండర్‌ను ఆమోదించుచూ తీర్మానము చేసినారు.

సదరు టెండరుదారులైన మెస్సర్స్ శివ శక్తి ఆగ్రోటెక్, ఒంగోలు వారి టెండర్ రూ.12,75,960/-లు ఆమోదించుటకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదం కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది (టెండరు వివరములు జతచేయడమైనది).

(Rc.F4-105406/16)

15/76 - శ్రీ యన్. వెంకటేశ్వరరావు, రిటైర్డు అకౌంటెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.24-10-2015 నుండి ది.26-10-2015 వరకు డా.రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు చేరి "Acute Ischemic Stroke - Left Hemiparesis, SEC to Right Corona Radiata Acute Infarct mrs-1, CAD S/P: CABG, Akinetic Apex, Denovo Hypothyroidism" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.51,873/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis No.5491 (1)/MA.A/2016, dt.28-03-2016 నందు శ్రీ యన్. వెంకటేశ్వరరావు, రిటైర్డు అకౌంటెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.42,082/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.42,082/-లను (నలభై రెండు వేల ఎనభై రెండు రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ యన్. వెంకటేశ్వరరావు, రిటైర్డు అకౌంటెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-160192/2015)
(E No.34374/2016)

16/77 - శ్రీమతి యన్.అంజమ్మ, భర్త: లేటు యన్.వి.వసంతరావు, చనిపోయిన ఫౌంటెన్ క్లీనరు తన అర్జీ నందు తన భర్త అయిన శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరు Diagnosis Chronic Kidney Disease-V Esrd on Heamo Dialysis Support Hypertension, Diabetes Mellitus Type –II Old Cerebro Vascular Accident, Retinopathy" వైద్యము నిమిత్తము గుంటూరు సిటీ హాస్పటల్, పాత క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు నందు ది.12-04-2014 నుండి ది.20-09-2014 వరకు చికిత్స తీసుకొనుచూ ది.20-09-2014న మరణించినారనియూ, కావున తన భర్త వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.1,23,355/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్.నెం.31590(1) / MA-B/2015, తేది.28-12-2015 నందు శ్రీమతి యన్.అంజమ్మ, W/o.శ్రీ యన్.వి. వసంతరావు, ఫౌంటెన్ క్లీనరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.1,00,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005ల ననుసరించి సిపార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,00,000/-లను (లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి యన్.అంజమ్మ, W/o.శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C3-122006/2015)

17/78- కుమారి డి.సామ్రాజ్యం, సీనియర్ అసిస్టెంటు ది:29-12-2015న గల అర్జీ నందు తనకు "PP: Cardiembolic Stroke, Left MCA Territory infarct AF with CVR, Moderate TR, Moderate PAH, Dilated LA and RA. Chronic Rhematic heart Deases. S/P MVR(1997). Normal LV Systolic function" వైద్యము నిమిత్తము డాక్టర్ రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పుటల్ లిమిటెడ్, విజయవాడ నందు ది.05-12-2015 నుండి 12-12-2015 వరకు జరిగిన చికిత్సకు ఖర్చుచేసిన మొత్తము రూ.94,971/-లను మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ L.Dis No.3628(1)/MA-A/2016, Dt.28-03-2016 నందు కుమారి డి.సామ్రాజ్యం, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించవలసిన మొత్తము రూ.93,513/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు, 1972 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కావున, కుమారి డి.సామ్రాజ్యం, సీనియర్ అసిస్టెంటుకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ నిమిత్తము రూ.93,513/-లు (తొంభై మూడు వేల ఐదు వందల పదమూడు రూపాయలు మాత్రమే) చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-137623/2015 E No.18740)

18/79 - విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేయుచున్న శ్రీ పి.రామకృష్ణ తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Pancy To Penia Megalo Blasic" నిమిత్తం కేర్ హాస్పిటల్ హైదరాబాద్ నందు ది.17-5-2015 నుండి ది.25-5-2015 వరకు మొత్తం రూ.2,35,447/- ఖర్చు అయినదనియు సదరు మొత్తం రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.180 HM & FW (K1) Dept., dt.11-5-2006, G.O.Ms.No.105, HM & FW (K1) Dept., dt.09-04-2007, G.O.Ms.No.397, HM & FW (K1) Dept., dt.14-11-2008 ప్రకారం రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని వారి లేఖ నెం.L.Dis.No.2(1)/MA-B/2016, dt.6-3-2016 ద్వారా తెలియచేసినారు.

కావున శ్రీ పి.రామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్, కోడ్ నెం.5052 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు మాత్రమే) చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-149687/15)

19/80 - శ్రీ యస్.శ్రీరాములు, రిటైర్డు అసిస్టెంటు కమీషనరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.24-10-2015 నుండి ది.26-10-2015 వరకు డా.రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పుటల్, విజయవాడ నందు చేరి undergone open operation with mesh for Inguinal Hernia కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు

మొత్తము రూ.42,271/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.19/MR/G6II/15, dt.28-03-2016 నందు శ్రీ యస్.శ్రీరాములు, రిటైర్డు అసిస్టెంటు కమీషనరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.20,000/-లను (ఇర్వై వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ యస్.శ్రీరాములు, రిటైర్డు అసిస్టెంటు కమీషనరు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-139534/2015)

(E No.30206/2015)

20/81 - విజయవాడ నగరపాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేయుచున్న శ్రీమతి ఎన్.రంగమ్మ, తన అత్యవసర వైద్యం నిమిత్తం "Atherosclerotis Heart Decease, Doctor Ramesh Cardiyak Hospital, Vijayawada" నందు ది.22-12-2014 నుండి ది.30-12-2014 వరకు వైద్య ఖర్చుల నిమిత్తము రూ.95,950/- లు ఖర్చు అయినదనియు సదరు మొత్తమును రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై సదరు మెడికల్ బిల్లులను డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పరిశీలన నిమిత్తం పంపగా సదరు డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి లేఖ నెం.L.Dis.15807(1)/MA-A/2015, dt.25-6-2015 నందు రూ.93,000/- మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున శ్రీమతి ఎన్.రంగమ్మ గారు తన వైద్య ఖర్చులు నిమిత్తం రూ.93,000/- లు మెడికల్ రీయింబర్సుమెంటు ఛార్జీల క్రింద చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F15-104866/2015)

21/82 - శ్రీ పి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి పి.మీరాబి, ది.17-03-2015 నుండి ది.13-08-2015 వరకు డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పుటల్ లిమిటెడ్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చేరి “CAD, S/P PCI”కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.4,510/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 20/MR/G6II/2015, dt.29-03-2016 నందు శ్రీ పి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.4,510/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు

G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.4,510/-లను (నాలుగువేల ఐదు వందల పది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-158789/2015).

(E.No.32722/2015)

22/83 - శ్రీ వై.పూర్ణచంద్రరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.12-12-2015 నుండి ది.13-12-2015 వరకు సన్‌రైజ్ హస్పుటల్స్, విజయవాడ నందు "Coronary Artery Disease Post CABG (2002), RBBB, Moderate LV Dysfunction, CKD, Urosepsis with ARF (07/2013) OLD CVA, RIGHT BKA (08/04/2014) R/F: HTN, DMPP : Right Hypochondriac Pain" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.9,838/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 192/MR/G6II/15, Dt.02-05-2016 నందు శ్రీ వై.పూర్ణచంద్రరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.8,438/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.ఓ.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.ఓ.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.8,438/-లను (ఎనిమిది వేల నాలుగు వందల ముప్పది ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ వై. పూర్ణచంద్రరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-100270/2016)

(E No.34566/2016)

23/84 - విజయవాడ నగరపాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేయుచున్న శ్రీ యం.రాము తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "CIRUOSIS OF LIVES "C" POSTAL HYPERTES" నిమిత్తం NRI హాస్పిటల్, మంగళగిరి నందు ది.04-09-2015 న మొత్తము రూ.11,117/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తమును రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా, సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి లేఖ నెం.1375/MR/G6-II/2015, dt.18-3-2016 మరియు G.O.Ms.No.105 HM & FW (K1) Dept., dt.9-04-2007 మరియు G.O.Ms.No.397 HM & FW (K1) Dept., dt.14-11-2008ల ప్రకారము రూ.11,117/-లు (పదకొండు వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని తెలియజేసినారు.

సదరు వర్కర్ ది.08-02-2016న మరణించినందున సదరు మెడికల్ ఖర్చులు మొత్తము రూ.11,117/-లు అతని భార్య శ్రీమతి యం.రమణ, W/o. యం.రామునకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F12-156157/2015)

24/85 - శ్రీమతి బంగారు నరసమ్మ, పి.హెచ్.వర్కరు ది.1-7-2015 గల అర్జీ నందు తన వైద్యం నిమిత్తం బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, హైదరాబాదు నందు ఇన్‌పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ ఆ వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు రూ.15,745/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పుటల్, విజయవాడ వారికి పంపగా వారి యొక్క లేఖ Rc.No.1002/MR/G611/15, dt.27-10-2015 నందు శ్రీమతి బంగారు నరసమ్మ, పి.హెచ్.వర్కరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెలించవలసిన మొత్తం రూ.12,645/- లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు హాస్పుటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తం రూ.12,645/- లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి బంగారు నరసమ్మ, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-130705/2015)

25/86 - శ్రీమతి బంగారు నరసమ్మ, పి.హెచ్.వర్కరు ది.1-7-2015 గల అర్జీ నందు తన వైద్యం నిమిత్తం యశోదా హాస్పుటల్స్, సికింద్రాబాద్ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ ఆ వైద్యం నిమిత్తంగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు రూ.1,48,774/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారి యొక్క లేఖ Rc.No.28153(1)/MA-A/2015, dt.19-11-2015 నందు శ్రీమతి బంగారు నరసమ్మ, పి.హెచ్.వర్కరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తం రూ.1,00,000/- లుగా సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తం రూ.1,00,000/- లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి బంగారు నరసమ్మ, నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.F4-130706/2015)

26/87 - శ్రీ జి.నరసింహారావు, శానిటరీ మేస్త్రి ది.3-12-2015న గల అర్జీ నందు తన వైద్యం నిమిత్తం Pure Ortho Superspeciality Hospital, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ ఆ వైద్యం నిమిత్తంగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు రూ.91,789/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారి యొక్క లేఖ

L.Dis.No.3083/MA-C/2016, dt.18-04-2016 నందు శ్రీ జి. నరసింహారావు, శానిటరీ మేస్త్రి వారికి చెల్లించవలసిన మొత్తము రూ.71,244/-లు గా సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తం రూ.71,244/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ జి.నరసింహారావు, శానిటరీ మేస్త్రి గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F2-155929/2015)

27/88- ది.31-03-2014వ తేదీన వయో పరిమితిపై పదవీ విరమణ చేసిన శ్రీ పి. సుబ్రమణ్యేశ్వరరావు, అసిస్టెంటు ఇంజినీరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.MC/0044577/ Provisional Pension/ 71/P-2/2015-16, తేది.04-04-2016 ద్వారా ఈ దిగువ తెలిపిన విధముగా ప్రొవిజనల్ పింఛను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను రూ.7,811/-ల చొప్పున,
2) శ్రీ పి. సుబ్రమణ్యేశ్వరరావు, అసిస్టెంటు ఇంజినీరు గారికి నిర్ణయించబడిన పింఛనులో 75% ను ప్రొవిజినల్ పింఛను రూ.5,858/- మాత్రమే ది.01-04-2014 నుండి చెల్లించబడును.

కావున సదరు పైన తెలిపిన విధముగా శ్రీ పి. సుబ్రమణ్యేశ్వరరావు, అసిస్టెంటు ఇంజనీరు గారికి ప్రొవిజినల్ పింఛను మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-147981/2015)
E.No.69805/2016

28/89- ది.31-01-2014వ తేదీన వయో పరిమితిపై పదవీ విరమణ చేసిన శ్రీ ఆర్.వెంకయ్య, రిటైర్డు వర్క్ ఇన్స్పెక్టరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.66/పి2/2014-2015, Dt.04-04-2016 ద్వారా ఈ దిగువ తెల్పిన విధముగా (సవరించిన) డిఫరెన్సు పదవీ విరమణ పారితోషికమును (గ్రాట్యూటీ) మంజూరు చేయుటకుగాను సిఫార్సు చేసినారు.

1) శ్రీ ఆర్.వెంకయ్య, రిటైర్డు వర్క్ ఇన్స్పెక్టరుకు ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికమును గ్రాట్యుటీ రూ.6,70,808/-లు.
2) గతములో ఆథరైజ్ చేయబడిన జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC / 004302 / పి2 /115 / 2013-2014, Dt.03-02-2014 ప్రకారం, మరియు గతంలోగల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1610, ది.28-02-2014 ప్రకారం పింఛనుదారుకు మంజూరు చేయబడిన పదవీ విరమణ పారితోషికము మొత్తము రూ.6,37,412/-లను మినహాయింపు చేసి మిగిలిన మొత్తమును చెల్లించవలెను.
3) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన

| | |
|---|---|
| రివైజ్డ్ పదవీ విరమణ పారితోషికము - | రూ.6,70,808/- |
| గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | రూ.6,37,412/- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | రూ. 33,396/- |

కావున సదరు రివైజ్డ్ డిఫరెన్సు పదవీ విరమణ పారితోషికము (గ్రాట్యూటి) లాభములను శ్రీ ఆర్. వెంకయ్య, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-105765/2016).
(E No.44498/2016)

29/90 - ది.05-07-2015న మరణించిన పి.కాళిదాసు, జూనియర్ అసిస్టెంటు వారి భార్య అయిన శ్రీమతి పి.ప్రమీల గారికి మరియు కుమారుడైన శ్రీ పి.శ్యాంబాబు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004572/F.P/2015-16, తేది.28-04-2016 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము మంజూరు చేయుటకుగాను నిర్ణయించినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున ది.06-07-2015 నుండి,
2) మరణ పారితోషికము ఒకటవ భాగమును మరణించిన పి.కాళిదాసు, జూనియర్ అసిస్టెంటు గారి భార్య అయిన శ్రీమతి పి.ప్రమీలకు రూ.4,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) మరణ పారితోషికము రెండవ భాగమును మరణించిన పి.కాళిదాసు, జూనియర్ అసిస్టెంటు గారి కుమారుడైన అయిన శ్రీ పి.శ్యాంబాబుకు రూ.4,00,000/-లు ఒకే మొత్తముగాను,
4) కుటుంబ పింఛను నెలకు రూ.22,435/- చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.04-07-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:05-07-2022 నుండి నెలకు రూ.13,461/-లు చొప్పున శ్రీమతి పి.ప్రమీల గారికి చెల్లించబడును.

కావున, పైన తెలిపిన విధముగా ది.05-07-2015న మరణించిన పి.కాళిదాసు, జూనియర్ అసిస్టెంటు వారి భార్య అయిన శ్రీమతి పి.ప్రమీల గారికి కుటుంబ పించను మరియు మరణ పారితోషికమును, మరియు వారి కుమారుడైన శ్రీ పి.శ్యాంబాబు గారికి మరణ పారితోషికమును మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-155400/2016)
(E.No.38434/2016)

30/91- ది.08-04-2009వ తేదీన మరణించిన లేటు కె.కృష్ణ గారి భార్య అయిన శ్రీమతి కె. సీతా కుమారి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.SA No. 2702 / 580 / MC / RFP / P-2 / 2016-17, Dt.27-04-2016 నందు 2010 పి.ఆర్.సి. ప్రకారము ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ కుటుంబ పింఛను లాభములను మంజూరు చేయుటకుగాను నిర్ణయించినారు.

1) a) ప్రస్తుతము శ్రీమతి కె. సీతా కుమారి గారికి 2010 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.9,790/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేది నుండి అనగా ది.09-04-2009 నుండి చెల్లించబడును.
b) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.2702 / 580 / MC / 2009-10, Dt.21-08-2009 ప్రకారము మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.32/1389, Dt.13-07-2013 ప్రకారము మంజూరు చేయబడిన కుటుంబ పింఛను నెలకు రూ.5,143/-లు చొప్పున లేటు కె.కృష్ణ, సీనియర్ అసిస్టెంటు

మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.09-04-2009 నుండి చెల్లించబడుచున్నది.

c) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజ్డ్ కుటుంబ పింఛను - రూ. 9,790/-

| | | |
|---|---|---|
| గతములో ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను | | రూ. 5,143/- |
| | | --------------- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | = | రూ. 4,647/- |
| | | --------------- |

2) సవరించిన కుటుంబ పింఛను 2010 పి.ఆర్.సి. ప్రకారము నెలకు రూ.9,790/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.08-04-2009 వరకు, ఆ తదుపరి ది.09-04-2009 నుండి నెలకు రూ.5,874/- లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు 2010 PRC ప్రకారము సవరించిన కుటుంబ పింఛను లాభములను శ్రీమతి కె.సీతాకుమారి, W/o. లేటు కె. కృష్ణ, సీనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-111099/2016)
(E.No.53428/2016)

31/92 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.11-04-2016 నుండి ది.16-04-2016 వరకు, ది.18-04-2016 నుండి ది.23-04-2016 వరకు, ది.25-04-2016 నుండి ది.30-04-2016 వరకు మరియు ది.02-05-2016 నుండి ది.07-05-2016 వరకు మరియు ది.09-05-2016 నుండి ది.13-05-2016తో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## ది.25-05-2016 బుధవారం సాయంత్రం గం.4.30 ని.లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

32/93 - రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.ఆర్.టి. నెం.101 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (బడ్జెట్) డిపార్టుమెంట్, తేది: 09-03-2016 విజయవాడ నగరపాలక సంస్థ నందు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.20.00 కోట్లు మంజూరు చేయుట జరిగినది. సదరు మంజూరు కాబడిన నిధుల నుండి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు తేది: 01-04-2016 లేఖ నందు ఈ క్రింది తెలిపిన పనులు చేపట్టవలసినదిగా కోరియున్నారు.

| Sl. No. | Div. No. | Name of the work | Estimate Amount Rs.in Lakhs |
|---|---|---|---|
| 1 | 27 | 27వ డివిజన్‌లో డాల్ఫిన్ బార్ రోడ్డు నందు హాట్ మిక్స్‌తో బి.టి. రోడ్డు వేయుట. | 32.00 |
| 2 | 27 | 27వ డివిజన్‌లో వి.సుబ్బారావు కనెక్టింగ్ రోడ్డు నుండి ఆర్.టి.సి.వర్క్ షాపు రోడ్డు వెస్ట్ సైడ్ నందు క్రాస్ రోడ్డులకు సి.సి. రోడ్డు వేయుట. | 23.13 |
| 3 | 27 | 27వ డివిజన్‌లో కోళ్ళఫారం రోడ్డు మరియు చర్చి రోడ్డు క్రాస్ రోడ్డులకు సి.సి. రోడ్డు వేయుట. | 35.75 |
| 4 | 27 | 27వ డివిజన్‌లో చర్చి రోడ్డుకు సి.సి. రోడ్డు వేయుట | 44.25 |
| 5 | 27 | 27వ డివిజన్‌లో చర్చి రోడ్డు వద్ద క్రాస్ రోడ్డులకు గాంధి బొమ్మ రోడ్డు వద్ద క్రాస్ రోడ్డు హాట్ మిక్స్‌తో బి.టి. రోడ్డు వేయుట. | 48.58 |
| 6 | 29 | 29వ డివిజన్‌లో మిధిలా నగర్ బ్యాలన్స్ క్రాస్ రోడ్డులకు సి.సి. రోడ్డు వేయుట. | 23.60 |
| 7 | 35 | 35వ డివిజన్‌లో గున్నాబత్తుల అచ్చయ్య వీధిలో సి.సి. రోడ్డు వేయుట. | 22.78 |
| 8 | 35 | 35వ డివిజన్‌లో బంక కామరాజు వీధిలో సి.సి. రోడ్డు వేయుట | 24.68 |
| 9 | 35 | 35వ డివిజన్‌లో పిళ్ళా పరశురాం వీధిలో సి.సి. రోడ్డు వేయుట | 25.67 |
| 10 | 35 | 35వ డివిజన్‌లో పిళ్ళా పరశురాం వీధిలో క్రాస్ రోడ్డు, పిళ్ళా పరశురాం వీధి మరియు గున్నాబత్తుల అచ్చయ్య వీధికి మధ్య వున్న క్రాస్ రోడ్డులకు సి.సి. రోడ్డు వేయుట. | 24.20 |
| 11 | 40 | 40వ డివిజన్‌లో పాడి వీధిలో బి.ఆర్.పి. రోడ్డు నుండి బి.ఆర్.పి. రోడ్డు వరకు రోడ్డు వేయుట. | 49.97 |
| 12 | 35, 37, 40 | 35, 37 మరియు 40వ డివిజన్‌లో టి.యస్.పి. వీధిలో ఏర్పాటు చేయుట. | 32.50 |
| | | Total : | 387.11 |

సదరు పై పేర్కొన్న అంచనాలకు పరిపాలన మంజూరు కొరకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ ఆఫీసు వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E6-121720/16).

33/94 - విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.యల్.రావు హెడ్ వాటర్ వర్క్సు 10 యం.జి.డి. ప్లాంట్ రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్సు మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 దగ్గర SCADA సిస్టం M/s.ఎష్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే రిపేర్లుచేసి మరియు పునరుద్ధరించి మే, 2016 నుండి రన్నింగ్ కండీషన్ నందు వుంచడమైనది.

మంచినీటి సరఫరాలో SCADA సిస్టమ్ మన రాష్ట్రంలోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా గత 3 సంవత్సరములుగా నిర్వహించుట జరిగినది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా హెడ్ వాటర్ వర్క్సు నందు గల నాలుగు ప్లాంట్స్‌కు మరియు 10 యం.జి.డి. ప్లాంటు రామలింగేశ్వరనగర్ వాటర్ వర్క్స్ మరియు సర్కిల్-I, సర్కిల్-II మరియు సర్కిల్-III పరిధిలోని 60 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర సంబంధించిన మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచినీటి వృధా నివారించుటకు వీలు కలుగుచున్నది. కావున SCADA సిస్టమ్ నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు SCADA సిస్టమ్‌ను ఒక సంవత్సరం కాలమునకు నిర్వహించుటకు, నిర్వహణ ఛార్జీల నిమిత్తం తయారు చేసిన అంచనా మొత్తం రూ.48,62,500/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2016-17 బడ్జెట్ వాటర్ సప్లయి నిర్వహణ నిమిత్తం కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేయు నిమిత్తం స్థాయీ సంఘం వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-124096/2016)

34/95 - విజయవాడ నగరపాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ సెక్షన్‌కు 65 మంది డ్రైవర్‌లు మరియు 56 మంది క్లీనర్ల యొక్క సేవలు ది.01-10-2015 నుండి ది.31-10-2015 వరకు పొడిగించుటకు మరియు ది.01-11-2015 నుండి ది.31-01-2016 వరకు వారి సేవలను వినియోగించుటకుగాను తయారు చేయబడిన అంచనాలు 47.31 లక్షలకు పరిపాలన ఆమోదమును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.15/225, తేది: 08-10-2015న స్థాయీ సంఘము వారు మంజూరు చేసినారు. సదరు సిబ్బంది యొక్క సేవలు అత్యవసరమైనందున జనవరి, 2016 వరకు వినియోగించుకొని వారి వేతనములు పాత కాంట్రాక్టర్ శ్రీ పి.శోభన్‌బాబు ద్వారా చెల్లించుట జరిగినది.

సదరు కాంట్రాక్టు డ్రైవర్‌లు, క్లీనర్‌లను నగరపాలక సంస్థ వాహనములపై వినియోగించుటకు బడ్జెట్ నందు రూ.2.70 కోట్లకు ప్రొవిజన్ కలదు. సదరు ఇంజనీరింగ్ విభాగముచే 3 నెలల కాలముపాటు 65 మంది డ్రైవర్లు మరియు 56 మంది క్లీనర్లను సరఫరా చేయుటకు రూ.39.97 లక్షల అంచనాలతో టెండర్లు పిలువబడినవి. సదరు టెండర్లలో శ్రీ పి.శోభన్ బాబు టెండర్ రూ.39,77,015/-లు తక్కువైనందున, వారికి వర్క్ ఆర్డర్ ఇవ్వటమైనది. సదరు కాంట్రాక్టర్ ది.18-12-2015న ఎగ్రిమెంట్ ఇచ్చినారు. కావున, అతని టెండర్ ఆమోదించుటకు మరియు నగరపాలక సంస్థ శానిటేషన్ వాహనములపై 65 మంది డ్రైవర్‌లు మరియు 56 మంది క్లీనర్ల సేవలు అత్యంత అవసరమైనందు వలన పై కాంట్రాక్టర్ ద్వారా ఫిబ్రవరి / మార్చి నెలలయందు వినియోగించుకొనుటమైనదనియు ఆఫీసు వారు తీసుకొన్న చర్యలను ర్యాటిఫికేషన్ నిమిత్తం స్థాయీ సంఘము వారిముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

సదరు కాంట్రాక్టు సిబ్బంది సేవలు అవసరమైనందున మరియు టెండర్లు పిలుచుటకు కాల వ్యవధి అవసరమైనందున ఏప్రియల్, 2016 నెలలో కూడా సదరు సిబ్బంది సేవలను పై కాంట్రాక్టు ద్వారా వినియోగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతిని కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F13-117752 / 2016)

35/96 - విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ప్రస్తుతము 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల యొక్క కాంట్రాక్టు పీరియడ్ ది.30-4-2016తో ముగియుచున్నందున, CMOH గారు వీరి యొక్క సేవలను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనవలసినదిగా U.O. నోట్ ద్వారా తెలియపరచినారు. సదరు CMOH గారి యు.ఓ. నోటు ప్రకారంగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనుటకు రూ.45.71 లక్షల అంచనాలతో తయారు చేయటమైనది.

కావున, పైన పేర్కొన్న విధముగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియొక 4 నెలలపాటు అనగా జూన్ 2016 నుండి సెప్టెంబరు 2016 వరకు వీరి సేవలను వినియోగించుకొనుటకు అగు అంచనాలను రూ.45.71 లక్షలతో పరిపాలన ఆమోదము కొరకు సదరు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F13-123532/2016)

36/97- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో, మెకానిక్ సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్న మెకానిక్స్, హెల్పర్స్ యొక్క కాల పరిమితి ది.31-3-2016 వ తేదీన ముగియుచున్నది. కావున ప్రస్తుతం 120 కు పైగా వాహనములు నడుచుచున్నవి. అందులో పారిశుద్ధ్య వాహనములు 24 గం.లు నడుచుచున్నవి. ఈ వాహనములు ఎక్కువగా చెత్త తరలించుట వలన వాటికి రోజువారీ మరమ్మత్తులు మరియు పంచర్లు ఎక్కువగా జరుగుట వలన మరియు నగర పరిధిలో ఎక్కడైనా ఎప్పుడైనా మరమ్మత్తులకు గురి అవ్వడం వలన వాటికి మరమ్మత్తులు చేయుటకు, పంచర్లు వేయుటకు మెకానిక్స్, హెల్పర్స్ ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిపై 25 మందిని వినియోగించుట జరుగుచున్నది. కావున అధికారుల యొక్క ఆదేశముల మేరకు ఈ 25 మంది సిబ్బందిని మరొక్క సంవత్సర కాలం పాటు వినియోగించుకొనుటకు ది.1-4-2016 నుండి ది.31-3-2017 వ తేదీ వరకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధంగా పొందుపరచబడినది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు | రోజునకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | మెకానిక్స్ (18) | 18x365 రోజులు= 6570 పని దినములు | 420 | 27,59,400-00 |
| 2 | హెల్పర్లు (7) | 7x12 నెలలు = 84 పని నెలలు | 11000 (నెలకి) | 9,24,000-00 |
| | | | | 36,83,400-00 |
| | | Add: ESI @ 4.75% | | 1,74,961-50 |
| | | Add: PF @ 13.36% | | 4,92,102-24 |
| | | Add: సెస్ 1% | | 36,834-00 |
| | | మొత్తము = | | 43,87,297-74 |
| | | లేక మొత్తము = | | 43,88,000-00 |

కావున, పైన పేర్కొనబడిన విధముగా ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాల అంచనాలు తయారు చేయగా షుమారుగా రూ.43.88 లక్షల వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.43.88 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V2-106548/16)

37/98 - విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు వెహికల్స్‌కు పంచర్లు వేయుటకు 10 మంది సభ్యులు CMEY, డ్వాక్రా గ్రూపు అయిన (శ్రీ సాయి యువజన సంఘం) వారు ది.12/2007 సం. నుండి పని చేయుచున్నారు. సదరు CMEY గ్రూపు వారికి ప్రతి నెలా నగరపాలక సంస్థలో పని చేయుచున్న వివిధ CMEY గ్రూపుల ప్రకారంగానే జీతములు చెల్లింపు జరుగుచున్నది. కావున, అధికారుల సూచన మేరకు వీరి యొక్క సేవలు అవసరమగుచున్నందున మరియొక సంవత్సరమునకు అనగా ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు వేతనం చెల్లించుటకు ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయటమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 1-4-2016 నుండి 31-3-2017 వరకు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | హెల్పర్లు (10) | 10 x 12 నెలలు = 120 పని నెలలు | 11,000-00 | 13,20,000-00 |
| | | Add: ESI @ 4.75% | | 62,700-00 |
| | | Add: PF @ 13.36% | | 1,76,352-00 |
| | | Add: సెస్ 1% | | 13,200-00 |
